# <u>నేను దేవునికి ఎలా చేరువకాగలను ?</u>

## ( HOW CAN I GET CLOSER TO GOD)

నీవు దేవునితో నీ సంబంధాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరిక కలిగియుండవచ్చు లేక నీ సంబంధాలను పతనం చేసే వ్యతిరేక అంశాలను నీవు జయించాలని కోరుకుంటు ఉండవచ్చు. మరియు శ్రేష్ఠమైన జీవితాన్ని కలిగియుండాలని నీవు తలంచుచుండవచ్చు. లేక ఒక వేళ నీవు చనిపోయినప్పుడు పరలోకానికి వెళతానని తలంచవచ్చు ఆశ్చర్యకరమైన సంగతి ఏమిటంటే నీవు వీటన్నింటిని చేయవచ్చు అవి ఎట్లనగా

" దేవుడు తన ప్రేమను నీతో పంచుకొనుటకు ఆకలిగొనియున్నాడని బైబిల్ బోధిస్తుంది."

ఏదేను వనములో దేవుడు చల్లపూట ఆదాము హవ్వలతో నడిచాడు, మాట్లాడాడు. మనలో ప్రతి ఒక్కరితో దేవుడు అలాగే చేయాలని కోరుకుంటున్నాడు. ప్రతి దినం దేవుడు తన ప్రేమను మనతో పంచుకో0వాలని మరియు మనము మన హృదయాలను ఆయనతో పంచుకోవాలని దేవుడు ఎంతో ఆశకలిగియున్నాడు. మన సృష్టికర్తగా మరియు పోషించేవానిగా, మన అవసరతలే మనకంటే ఆయనకు ఎక్కువగా తెలుసు. మరియు మనము అడుగక మునుపే ఆయన మన ప్రశ్నలకు జవాబులు దయచేస్తాడు.

ఆదాము హవ్వల జీవితంలో పాపం ప్రవేశించినప్పుడు దేవుని హృదయం ( పగిలినట్టైంది) పగిలిపోయింది. మరియు దేవునితో వారికి ఉన్న సంబంధం దొంగలించబడింది. దేవుని ద్వారా వచ్చే జీవనము అనుభవించుటకంటే వారికి వారే దేవుళ్ళుగా జీవించుటకు శత్రువు వారిని శోధించాడు. ఆశ్చర్యకరమైన  జీవమునిచ్చు వానివైపు చూడకుండ ఆదాము హవ్వలు తమ వైపే చూసుకొనుట వలన దేవుని ద్వారా వచ్చే జీవము నుండి తొలిగిపోయారు.

దేవుని హృదయం నుండి మానవ హృదయాలను వేరుపరచిన పాపమును తీసివేయుటకు దేవుడు తన కుమారుడైన నజరేయుడైన యేసును పంపించాడు. కాబట్టి దేవుడు యేసుక్రీస్తును మనుష్యునిగా ( మనుష్యకుమారునిగా) ఈ లోకములో ప్రవేశించడం ద్వారా లోక పాపములను  ఆయన భుజములపై మోపి తన కుమారుని ద్వారా పాపమునకు చెల్లించవలసిన మూల్యమును చెల్లించుటకు యేసుక్రీస్తును ఒక నిమిషం విడిచిపెట్టాడు. కనుకనే యేసు సిలువపై మరణిస్తున్న సమయంలో " నా దేవా, నా దేవా, నన్నెందుకు చేయి విడిచితివి " అని బిగ్గరగా కేక వేసెను. ఏదెను తోటలో ఆదాము హవ్వలతో కోల్పోయిన సహవాసాన్ని దేవుడు తన కుమారుని సిలువలో విడిచిపెట్టుట ద్వారా నీవు నేను సర్వశక్తిగల దేవునితో సహవాసం కలిగియుండే అవకాశం కలిగింది. తిరిగి చల్లపూట దేవునితో సంచరించే అవకాశం, ఆయనతో జీవితాన్ని గడిపే అవకాశాన్ని మరియొక సారి దేవుడు మనకు దయచేసాడు.

యేసుక్రీస్తును ప్రభువుగా ఘనపరచడం ద్వారా, మన పాపముల కొరకు తన జీవితాన్ని బలిగా అర్పించాడని అంగీకరించడం ద్వారా దేవునితో మన సంబంధాన్ని పునరుద్దరించుకోవచ్చు. ఈ అంశములు బైబిల్‌లో స్పష్టంగా పొందుపరచబడినవి.

నీ పరలోకపు తండ్రితో నీ సంబంధమును పునరుద్ధరించుకొనుటకు నాలుగు మెట్లు.

**మొదటి మెట్టు :-** నా జీవితానికి నేనే యజమానిగా దేవునికి వేరుగా జీవిస్తున్నందుకు నేను పశ్చాత్తాననడుచున్నాను.

" దేవుని రాజ్యం సమీపించియున్నది, మీరు మారు మనస్సు పొంది సువార్తను నమ్ముడి " (మార్కు 1 :15 ).

పశ్చాత్తాపపడుట అంటే నీ మనస్సును మార్చుకొనుట " మంచి చెడులను ఎరిగి మీరు దేవుని వలె ఉంటారు" (ఆది 3:5) అని సాతాను ఏదేను వనములో చెప్పిన పెద్ద అబద్దాన్ని గూర్చి నేను పశ్చాత్తాపపడుచున్నాను. సాతాను సలహా ఏమనగా ప్రతి చల్లపూట దేవునితో నడచుగ, మాట్లాడుగ ఆయన సర్వము వినుట మరియు ఆయన జ్ఞానము పొందుట అను వీటన్నిటి నుండి మనము తొలగిపోవుట. సాతాను, మనము దేవుని మీద ఆధారపడకుండ ( పరిశుద్ధాత్మకు వేరుగా ) మన మీద మనమే ఆధారపడి జీవించాలని సలహా ఇచ్చాడు.

యేసు సంబంధాన్ని పునరుద్దరించడానికి వచ్చాడు : ఏదేను తోటలో దేవుడు వాస్తవంగా చూపించిన జీవితానికి ప్రతీకగా ఉన్నాడు.

" తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు ". ( యోహ. 5: 19,20,30. యోహ. 8:28,29,38).

నా సొంత శక్తితో పోరాటం చేయుటలేదు : క్రైస్తవ జీవితంలో మొదటి పునాది రాయి ఏదనగా బైబిల్ తెలుపుచున్న నిర్జీవ క్రియలతో పోరాటపడుటను బట్టి పశ్చాత్తాపపడుట. ( హెబ్రీ. 6:1,2) ఒక నిర్జీవ క్రియ వ్యక్తి స్వార్థంలో నుండి వచ్చును కాని దేవుని నుండి కాదు. ఇది సాతాను మానవులను తప్పు దారి పట్టించే సలహా. స్వార్థం అనే నిర్జీవ క్రియ పాపమునకు పునాది ఉండి ఇతర పాపములకు దారి చూపిస్తుంది. మనం రక్షణ విషయంలో ఈ స్వార్థం అనే పునాది కలిగిన పాపంతో పోరాడుతాము. ఇది మన పరలోకపు తండ్రితో మన సంబంధాన్ని పునరుద్దరింపజేస్తుంది. మనము మరియొక సారి దేవుని స్వరమును విని ఆయన శక్తిని పొందగలము.

ఒకసారి దేవునితో సహవాసం పునరుద్ధరించబడితే : మిగిలిన ఇతర పాపములు కడిగి వేయబడతాయి. వాస్తవంగా ఒకరు స్వార్థం అను పునాదిగల పాపం నుండి పశ్చాత్తాపపడినారు అనుటకు తిరిగి జన్మించినారనుటకు ఈ పాపములు వారి జీవితంలో కనిపించకపోవుటయే సూచన.

(1పేతు 2:1-2, అ.కార్య 26:20, హెబ్రీ 5:9, 1కొరింథీ 3 :15, 5:5, తీతు 2:11-14, 2థెస్స.2:13)

నీ ఆత్మీయ నేత్రములు యేసుపై ఉంచి ఈ ప్రార్ధన చేయండి : యేసు, నేనే నీ గురించి నా జీవితాన్ని మార్చుకుంటాను. నీవు దేవుని కుమారునివి మరియు నీవు దేవుడవు. మాకు నీవు జీవించవలసిన మార్గాన్ని చూపించడానికి మరియు నిన్ను అంగీకరించిన వారికి నిత్యజీవిమును అందించటానికి నీవు ఈ లోకం లోనికి వచ్చావు.

**<u>రెండవ మెట్టు :</u>** యేసు ప్రభువని నా నోటితో ఒప్పుకొని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని నా హృదయమందు విశ్వసించుచున్నాను "

" యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. " (రోమా. 10:9)

" దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు ఆయనకు అనుగ్రహించెను. ( యెహ. 3:16).

మీ నేత్రములు యేసుపై నిలిపి బిగ్గరగా ఈ ప్రార్ధన చేయండి : యేసు నీవు ప్రభువని, సమస్తము పైన అధిపతివని నా నోటితో ఒప్పుకొనుచున్నాను. నీవు క్రీస్తువు, దేవుని కుమారుడవు. దేవుడు నిన్ను మృతులలో నుండి లేపెనని నా హృదయమందు విశ్వసించుచున్నాను. మరియు నీవు సదాకాలము సజీవుడైన తండ్రి కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నావు. పరలోక సమూహములు నీ సింహాసనము ఎదుట నిన్ను ఆరాధించుచున్నది. సిలువపై నీవు చిందించిన నీ రక్తము నీ పాపములన్నిటిని కడుగుతుందని నమ్ముచున్నాను.

**<u>లోతైన అనుభవం :</u>** పైన చెప్పిన విషయాలను రెండు సార్లు తిరిగి పలుకుగోరవచ్చును. మెల్లగా, గౌరవంగా, భావోద్వేగంగా ఆ దృశ్యాలు జరుగుతున్నట్లుగా పలుకవలయును. అప్పుడు అవి నీ హృదయములోనికి ఆత్మలోనికి లోతుగా వెళ్ళును.

**<u>మూడవ మెట్టు :</u>** యేసు, నీవు నా ప్రభువుగా, నా రక్షకునిగా నేను అంగీకరించుచున్నాను.

" తన్ను ఎందరంగీకరించిరో, వారికందరికి అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించి యున్నాడు. (యోహా1:11, 12).

నీ హృదయ నేత్రములు యేసుపై ఉంచి, ఈ ప్రార్ధన చేయండి : నేను నిన్ను నా వ్యక్తిగత ప్రభువుగాను, రాజుగాను మరియు సైన్యాధిపతిగాను అంగీకరించుచున్నాను. నా జీవితంలోనికి ప్రభువుగాను మరియు పరిపాలకునిగాను ఆహ్వానించుచున్నాను. ఇక మీదట నా జీవితానికి నేనే మార్గదర్శిగా ఎండును. నా జీవితాన్ని నీకిస్తున్నాను. నీ హృదయంలోను నా జీవితంలోను నీవు ప్రధమ స్థానంలో ఉండుమని ఆహ్వానిస్తున్నాను. సిలువ పై నీవు చిందించిన శుద్ధీకరించే రక్తము ద్వారా నా పాపములన్నిటిని కడుగుమని అడుగుచున్నాను. వచ్చి నన్ను శుద్దునిగా చేయుము. నా పరలోకపు తండ్రికి కుమారునిగా నాకు సరిపైన సంబంధమును పునరుద్ధరింపచేయుము.

నీ శుద్ధీకరించే రక్తమును బట్టి నీకు వందనము ప్రభువా ! నేను మచ్చలేకుండా (తెల్లగా) పవిత్రంగా నీ సన్నిధిలో నిలుచుచున్నాను. నీవిచ్చే నీతి వస్త్రమును ధరించుచున్నాను. నీకు వందనములు ప్రభువా !

**ఆయన సన్నిధిలో విరామం :** ఇప్పుడు యేసు వచ్చుట నీ పాపములు కడుగుట ఆయన పవిత్ర, తెల్లని వస్త్రము నీ మీద కప్పుట, ఆయన నీతితో నిన్ను కప్పుట మెల్లగా గమనించుము. ఇట్లు  చేయుట క్రీస్తు నీతి వస్త్రమును నీవు ధరించుకుంటున్నా అనుభవం నీకు కలుగజేయుట లేదా?

**నాలుగవ మెట్టు :** నా పరలోక తండ్రితో సాన్నిహిత్యాన్ని పునరుద్దరింపచేయుటకు శక్తితో నన్ను నింపుటకు నన్ను తప్పించుటకు పరిశుద్ధాత్మను నేను ఆహ్వానించుచున్నాను.
" మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు " ( అ.కార్య. 2:38)
" మృతులలో నుండి యేసుని లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యొడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును " ( రోమా8:11 ).

**పరిశుద్ధాత్మ నీ హృదయములోనికి ప్రవేశించుటను గమనిస్తే ఈ ప్రార్ధన చేయుము**

పరిశుద్ధాత్ముడా ! నా హృదయము లోనికి, నా ఆత్మలోనికి మరియు నా శరీరములోనికి నిన్ను ఆహ్వానించుచున్నాను. ఇప్పుడే నాలో ప్రవేశించి నాలో నివశించుము. నా జీవితానికి శక్తి నిచ్చే ఆధారముగా ఉండు నా జీవితానికి ఆధారముగా ఉండు. నీ నడిపింపు ద్వారా నేను జీవించాలని, నడవాలని కోరుకుంటున్నాను. దేవుని సింహాసనం నుండి ప్రవహించే నదిగా నిన్ను ఒప్పుకొనుచున్నాను.  ఆ నది నా హృదయంలో ప్రవహిస్తున్నది. (యోహా 7:37 -39) నాలో ప్రవహించుము. నీ నడిపింపును నేను చవిచూచి మిగిలిన జీవితం అంతా ఆ నడిపింపు ద్వారా పయనించాలని ఆశించుచున్నాను. నాకు జీవము నిమ్ము యేసు నామంలో అడుగుచున్నాను. నేను పరిశుద్ధాత్మను పొందుచున్నాను. జీవనదిని పొందుచున్నాను. యేసు నిన్ను అంగీకరించుచున్నాను. నీవే నా సర్వస్వం. నా లాంటి పాపిని రక్షించి నీ పరిశుద్దాత్మ శక్తితో నింపినందుకు వందనములు ఎంతో ఆశ్చర్యకరమైన వరములతో నన్ను నింపావు.

ఆయన సన్నిధిలో ప్రశాంతముగా ఎదురు చూడండి. మీ చుట్టూ పరిశుద్ధాత్మ శక్తి వెలుగు ప్రసరించడం గమనించండి. నిన్ను మారుస్తూ , రూపాంతరము చెందిస్తూ, నీకు జ్ఞానోదయం కలిగిస్తూ శక్తి నివ్వడాన్ని గమనించండి. ఆయన నీతో ఏదో మాట్లాడుతున్నాడా ? ఆయన స్వరమును వినుటకు ప్రయత్నం చేయుము. ఆయన నీకు ఆలోచన దయచేయును. ఆయన చెప్పునది వినుము. ఆయన నీకు ఆలోచన దయచేయును. ఆయన చెప్పునది వినుము.

ఆయన నీకు సేనాధిపతిగా, స్నేహితునిగా మరియు ప్రపధమముగా నీకిచ్చు సూచనలను గమనిస్తూ “ అవుని - అయ్యా ” “( అవును - సరే )”అని అని చెప్పండి.

## దేవుని రాజ్యము లోనికి ప్రవేశించుటకు 4 మెట్లు

### నీ హృదయములో ప్రార్ధన పూర్వకంగా బిగ్గరగా ఇట్లు పలుకుము.

**మొదటి మెట్టు :** నా జీవితానికి నేనే యజమానిగా ఉండినందుకు చింతించుచున్నాను. ఈ మనస్సును నేనే మార్చుకొనుచున్నాను. నా నిరుపయోగమైన మరియు నిష్ప్రయోజనమైన ఆలోచనల నుండి వెనుదిరుగుచున్నాను. సమస్తమును సృజించిన దేవుని యందే నమ్మికయుంచుచున్నాను. అ.కార్య14:15 నేను గురిలేని వానిగా జీవించినాను. ఇప్పుడు దేవా నాకు విదేయునిగా నీ స్వరం వినువానిగా జీవిస్తాను. యోహ - 5:19,20,30

**రెండవ మెట్టు :** రోమా10:9 యోనా3:16

**మూడవ మెట్టు :** యేసు నా ప్రభువునిగా, రక్షకునిగాను నేను అంగీకరించుచున్నాను. ( యోహను 1:11,12 ).

**నాల్గవ మెట్టు :** పరిశుద్ధాత్మను నేను నా జీవితమును తపించుటకు , శక్తితో నింపుటకు మరియు పరలోకపు తండ్రితో నా సంబంధాన్ని పునరుద్ధరించుకొనుటకు ఆహ్వానించుచున్నాను. ( అ.కార్య 2 :38 )